## అధ్యాయము 26

# గుడారము కొరకు సూచనలు

## (భాగము 2)

గుడారమునకు సంబంధించిన వస్తువులను గూర్చిన దేవుని సూచనల నుండి 26వ అధ్యాయము మందసము, గుడారము వైపునకు మరలింది. ఇది మొదటిగా, మందిరము యొక్క పైకప్పులు (26:1-14), తరువాత గుడారము యొక్క అల్లిక తయారీ (26:15-30), మరియు చివరిగా రెండు తెరల మీద దృష్టి పెడుతుంది. ఒక తెర అతి పరిశుద్ధ స్థలము నుండి పరిశుద్ధ స్థలమును వేరుపరుస్తుంది, మరియు ఇంకొకటి పరిశుద్ధ స్థలములోకి ఉన్న ద్వారమును కప్పును (26:31-37).

నిర్గమకాండములో గుడారపు నేలను గూర్చి పేర్కొనలేదు, కానీ సంఖ్యాకాండము 5:17లోని క్లుప్త సూచన ప్రకారము అది వట్టిగా నున్నది. ఆ సందర్భములో, ఒక మనిషి యొక్క భార్య వ్యభిచారిణిగా నిరూపించుకొనే ఉద్దేశంలో "మందిరములో నేలనున్న ధూళిని" ఉపయోగించవలెనని యాజకులు ఆదేశింపబడినారు.

### తెరల నుండి తయారు చేయబడిన రెండు కప్పులు (26:1-13)

**1మరియు నీవు పది తెరలతో ఒక మందిరమును చేయవలెను. నీల ధూమ్ర**
**రక్తవర్ణములుగల పేనిన సన్నపు నారతో వాటిని చిత్రకారుని పనియైన కెరూబులు**
**గలవాటినిగా చేయవలెను. 2ప్రతీ తెర పొడుగు ఇరువది యెనిమిది మూరలు. ఆ**
**తెరలన్నిటికి ఒకటే కొలత. 3అయిదు తెరలను ఒక దానితో ఒకటి కూర్పవలెను. 4తెరల**
**కూర్పు చివరను మొదటి తెర అంచున నీలినూలుతో కోలుకులను చేయవలెను. రెండవ**
**కూర్పనందలి వెలుపలి తెర చివరను అట్లు చేయవలెను. 5ఒక తెరలో ఏబది కోలుకులను**
**చేసి, ఆ కొలుకులు ఒకదాని నొకటి తగులుకోనునట్లు ఆ రెండోవ కూర్పనందలి తెర**
**అంచున ఏబది కోలుకులను చేయవలెను 6మరియు ఏబది బంగారు గుండీలను చేసి ఆ**
**గుండీలచేత ఆ తెరలు ఒకదానితో ఒకటి కూర్పవలెను; అది ఒకటే మందిరమగును.**
**7మరియు మందిరముపైని గుడారముగా మేకవెండ్రుకలతో తెరలు చేయవలెను;**
**పదకొండు తెరలను చేయవలెను. 8ప్రతీ తెర పొడుగు ముప్పది మూరల, వెడల్పు**
**నాలుగు మురాలు, పదకొండు తెరన కొలత ఒక్కటే. 9అయిదు తెరలను ఒకటిగాను ఆరు**
**తెరలను ఒకటిగాను ఒక దానికొకటి కూర్పవలెను. ఆరవ తెరను గుడారపు**
**ఎదుటిభాగమున మడవవలెను. 10తెరల కూర్పనకు వేలుపలనున్న తెర అంచున ఏబది**

**కోలుకులను రెండవ కూర్పునందలి తెర అంచున ఏబది కోలుకులను చేయవలెను [11]మరియు ఏబది యిత్తడి గుండీలను చేసి యొక్కటే గుడారమగునట్లు ఆ గుండీలను ఆ కోలుకులకు తగిలించి దాని కూర్పవలెను. [12]ఆ గుడారపు తెరలతో మిగిలి వ్రేలాడుభాగము, అనగా మిగిలిన సగము తెర, మందిరము వెనుక ప్రక్కమీద వ్రేలాడవలెను. [13]మరియు గుడారపు తెరల పొడుగులో మిగిలినది ఈ ప్రక్కను ఒక మూరాయు, ఆ ప్రక్కను ఒక మూరయు, మందిరమును కప్పుటకు ఈ ప్రక్కను ఆ ప్రక్కకు దాని ప్రక్కలమీద వ్రేలాడవలెను.**

**వచనము 1. మందిరపు** భవనానికి సంబంధించిన సూచనలు గుడారమును కలిగి యున్న కప్పుల యొక్క వివరణతో మొదలవుతాయి. దేవుడు మొదటిగా గుడారము యొక్క లోపలి కప్పులను గూర్చి మాట్లాడెను, **నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్నపు నారతో** అది తయారు చేయవలసి యున్నది. ఆ పదము అసలైన దానిలో లేదు కానీ చదువరులు అర్థము చేసుకొనుటకు సహాయముగా అనువాదకులచే అది చేర్చబడినది అను దానిని సూచిస్తూ, NASBలో "పదార్థము" italicsలో ఉన్నది. హెబ్రీ పుస్తకమునకు KJV ఏమి జత చేయలేదు కానీ కేవలము "నీలము, ఊదా, మరియు సింధూర వర్ణము" అని మాత్రమే ఉన్నది. "నీల, ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్నని కాషాయరంగు నూలుతో చేయబడిన పది తెరలు" అని NRSV అనువాదించింది. "నీల, ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్నని సింధూర వర్ణ నూలుతో చేయబడిన పది తెరలు" అని NIV అనువదించింది. ఈ సామాగ్రి అరుదైనవి మరియు ఖరీదైనవి. మరింత ఎక్కువగా, తెరను చిత్రకారుని పనియైన **కెరూబులు** గల వాటినిగా చేయవలెను. ఈ అలంకరణలు ఇప్పటికే అందమైన వస్త్రానికి మరింత ఆకర్షణను కలిగించియుంటాయి.

**వచనములు 2, 3.** అప్పుడు ఆ తెర ఎలా కూర్పు చేయాలో యెహోవా ఆదేశాలు ఇచ్చెను. పది తెరలు, ప్రతీ **ఇరవైనాలుగు మూరల పొడవుకు నాలుగు మూరల వెడల్పును**, అయిదు తెరలను ఒక దానితో ఒకటి కూర్చిన రెండు పెద్ద షీట్లను దగ్గరగా ఉంచవలెను. అవి మడిచి మరియు స్థల స్థలమునకు తీసుకువెళ్లులాగున బహుశా పది తెరలను రెండు పెద్ద షీట్లగా కలిపియుండవచ్చు; ఒక పెద్ద కప్పు బహుశా తేలికగా ఉండే చాలా స్థూలముగా ఉంటుంది.

**వచనములు 4-6.** అప్పుడు ఈ రెండు షీట్లను కట్టుకొనుటకు వాటికి **కొలుకులు** మరియు **గుండీలు** జత చేయుట ద్వారా ఏర్పాటు చేయబడినది. ఎందుకనగా ఇది లోపల ఉండే కప్పు, ఇది పవిత్ర వస్తువులకు సమీపములో ఉండే కవచము, గుండీలు **బంగారముతో** చేయబడినవి.

స్పష్టముగా, ఈ తెరల యొక్క ప్రక్కలను జత చేయవలెను ఎందుకనగా ఇరవై ఎనిమిది మూరల పొడవు, కలిగిన పది తెరలు, పది మూరల వెడల్పు, పది మూరల ఎత్తు కలిగిన మందిరములో పక్క పక్కనే కట్టుకొనవలెను. కప్పు అంతా ఇరువైపులా భూమిని చేరుకోకుండా ఉండాలి; అది ఒక మూర చిన్నదిగా పడియుండాలి. కప్పు యొక్క మొత్తం పొడవు నలభై మూరలు - ముందు నుండి వెనుకకు మందిరమును కప్పుటకు సరిపోయినంత పొడవు (ముప్పై మూరలు), పది మూరలు మందిరము యొక్క లోపల (పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధ స్థలము) కప్పుటకు.

అయితే, మందిరము యొక్క ముందు కప్పుటకు తగినంత సామాగ్రి ఉండి యుండకపోవచ్చు; ఇది వెలుపలి పరదా లేదా "తెర" ద్వారా జాగ్రత్త తీసుకోనబడింది, ఇది అధ్యాయములో తరువాత వివరించబడింది (26:36).

**వచనము 7.** గుడారము కొరకు ఉన్న రెండవ కప్పు **మేక వెంట్రుకలతో తెరలను** చేయవలెను. మొదటి కప్పు అనునది అలంకరణ; రెండవది సేవకు ఉంటుంది. ఇది సాధారణముగా అరణ్య వాసులు ఉపయోగించే సామాగ్రి; అది బహుశా నలుపు, ప్రజలు ఉంచుకోను మేకల యొక్క రంగు.

**వచనములు 8, 9.** సామాగ్రి మరియు రంగుతో పాటు, మొదటి కప్పుకు మరియు రెండవ కప్పుకు మధ్య రెండు ప్రధాన వ్యత్యాసాలు కలవు. ఒక వ్యత్యాసము పరిమాణములో కలదు. రెండవ కప్పు మొదటి కన్నా పెద్దది, పదితో పోల్చుకుంటే ఇది పదకొండు తెరలను కలిగియున్నది (26:7). లోపల కప్పు ఇరవై ఎనిమిదితో పోల్చుకుంటే, **ప్రతీ తెర ముప్పై మూరల** పొడవు. మందిరము యొక్క వెనుక, ముందు, మరియు ప్రక్క భాగములకు అదనపు సామగ్రిని అందించారు. సగము, లేదా రెండు మూరల అదనపు తెర **గుడారపు ముందు భాగమున రెండింతలు** చేయబడుతుంది, అది ద్వారము నుండి వెనుకకు మడచబడి యుంటుంది.

**వచనములు 10, 11.** రెండు పెద్ద షీట్లను కూర్చుటలో రెండవ వ్యత్యాసము కలదు. రెండవ కప్పును కూర్పునకు బంగారు కంటె **యిత్తడి** గుండీలను కలిగియుంది. ఇది పరిశుద్ధ స్థలము నుండి మరియు దేవుని సమక్షము నుండి దూరం చేయబడింది; అందువలన, తక్కువ ప్రశస్తమైన లోహమును ఉపయోగించెను. **అది ఒకటిగా** ఉండులాగున **గుడారమును జతగా కలిపి, యాభై కొలుకులలో ఈ గుండీలను** అమర్చవలెను.

**వచనములు 12, 13.** "రెండంతలుగా" చేయబడని తెర యొక్క మిగతా భాగము (26:9) **మందిరపు వెనుక భాగమున వ్రేలాడవలెను.** ఈ ఆదేశాల పర్యావసనముగా, మొదటి కప్పు రెండవ దానితో పూర్తిగా కప్పబడును; అది వెలుపల నుండి కనిపించనక్కరలేదు.

## తోళ్లతో తయారుచేయబడిన రెండు కప్పులు (26:14)

**14మరియు ఎఱ్ఱరంగువేసిన పొట్టేళ్ల తోళ్లతో పై కప్పును చేయవలెను.**

**వచనము 14.** ఇతర రెండు **కప్పు**[లు] పేర్కొనబడినవి కానీ పూర్తిగా వివరించబడలేదు. ఒకటి **ఎర్ర రంగు వేసిన పొట్టేలు తోలుతో** చేయబడిన కప్పు. బహుశా, రెండు లోపలి కప్పులను సంరక్షించుట అనునది మూడవ కప్పు యొక్క ఉద్దేశము; ఉదాహరణకు పొట్టేలు యొక్క తోలు లోపల ఉన్న రెండు కప్పుల కన్నా నీటి నిరోధకతను కలిగియుంటుంది. మూడవ కప్పును గూర్చి వివరించన్నందున (ఉదాహరణకు, పరిమాణాలు ఏమి ఇవ్వలేదు), ముందు వివరించిన రెండు కప్పుల కన్నా ఇది అంత ప్రాముఖ్యమైనది కాకపోవచ్చు.

నాల్గవ కప్పైన **సముద్రవత్సల తోళ్లను** గూర్చి పేర్కొనబడింది. תַּחַשׁ (*thachash*)

అను హెబ్రీ పదము ఏ విధమైన తోలు అని అర్థమిస్తుంది అని ఒక ప్రశ్న ఉంది. KJV ఆ పదమునకు “కుక్క యొక్క తోలు” అని సూచిస్తుంది. అయితే, చాలామంది వ్యాఖ్యాతలు ఇది ఎర్ర సముద్రములో కనుగొనబడిన “సముద్రపు ఆవు” డుగోంగ్,[1] యొక్క తోళ్లని అభిప్రాయపడుతున్నారు. ఇది వాస్తవమునకు మందిరమునకు ఇంకొక కప్పా కాదా అనే ప్రశ్న కూడా ఉంది. ఈ తోళ్లు సంచిని, లేదా సంచులను తయారుచేయుటకు ఉపయోగించేవారని R. Alan Cole యొక్క ఆలోచన, దీనితో మందిరము యొక్క కప్పులు తయారుచేయబడినాయి. అతడు ఇలా వ్రాసెను,

> ఒక విధమైన తోలు “గుడార సంచి” లేదా రేపర్, రవాణా కొరకు అందించబడినట్లు కనబడుతోంది. మూడవ (నాల్గవది కూడా) తోలు గుడారమును సూచించుచున్న వాక్యము మేక యొక్క తోలు లేదా తోడేలు తోలుతో చేయబడినదని కొందరు అనుకొంటారు, కానీ ఇది అసాధ్యమైన భారీగా మరియు అనవసరమైనదిగా అనిపిస్తుంది.[2]

## గోడలు: పలకలు మరియు అడ్డకట్టలు (26:15-30)

**15మరియు మందిరమునకు తుమ్మకఱ్ఱతో నిలుపు పలకలు చేయవలెను. 16పలక
పొడుగు పది మూరలు పలక వెడల్పు మూరేడునర యుండవలెను. 17ప్రతీ పలకలో
ఒకదాని కొకటి సరియైన రెండు కుసులుండవలెను. అట్లు మందిరపు పలకలన్నిటికి
చేసిపెట్టవలెను. 18ఇరువది పలకలు కుడివైపున, అనగా దక్షిణ దిక్కున మందిరమునకు
పలకలను చేయవలెను. 19మరియు నొక్కొక్క పలకక్రింద దాని దాని రెండు కుసులకు
రెండు దిమ్మలను ఆ యిరువది పలకల క్రింద నలువది వెండి దిమ్మలను చేయవలెను.
20-21మందిరపు రెండవ ప్రక్కను, అనగా ఉత్తరదిక్కున, ఒక్కొక్క పలకక్రింద రెండు
దిమ్మలు ఇరువది పలకలును వాటి నలువది వెండి దిమ్మలు ఉండవలెను.
22పడమటితట్టు మందిరము యొక్క వెనుక ప్రక్కకు ఆరు పలకలను చేయవలెను.
23మరియు ఆ వెనుక ప్రక్కను మందిరము యొక్క మూలలకు రెండు పలకలను
చేయవలెను. 24అవి అడుగున కూర్చబడి శిఖరమున మొదటి ఉంగరము దనుక
ఒకదానితో ఒకటి అతికింపబడవలెను. అట్లు ఆ రెంటికి ఉండవలెను, అవి రెండు
మూలలకు కుండును 25పలకలు ఎనిమిది; వాటి వెండి దిమ్మలు పదునారు; ఒక్కొక్క
పలకక్రింద రెండు దిమ్మలుండవలెను. 26తుమ్మకఱ్ఱతో అడ్డ కఱ్ఱలను చేయవలెను.
మందిరము యొక్క ఒక ప్రక్క పలకలకు అయిదు అడ్డ కఱ్ఱలును 27మందిరముయొక్క
రెండోవ పక్క పలకలకు యిది అడ్డ కఱ్ఱలును పడమటి వైపున మందిరముయొక్క ప్రక్క
పలకలకు అయిదు అడ్డ కఱ్ఱలును ఉండవలెను; 28ఆ పలకల మధ్యనుండు నడిమి అడ్డ
కఱ్ఱ ఈ కొసనుండి ఆ కొసవరకు చేరి యుండవలెను. 29ఆ పలకలకు బంగారు రేకును
పొదిగించి వాటి అడ్డ కఱ్ఱలుండు వాటి ఉంగరములను బంగారుతో చేసి అడ్డ కఱ్ఱలకును
బంగారురేకును పొదిగింపవలెను. 30అప్పుడు కొండ మీద నీకు కనుపరచబడినదాని
పోలికచొప్పున మందిరమును నిలువబెట్టవలెను.**

**వచనము 15.** మందిరము యొక్క నాలుగు కప్పుల వివరణ తరువాత, మందిరము యొక్క గోడలను నిర్వచించు **పలకల** కొరకు సూచనలను ఇవ్వడం ద్వారా వాక్యభాగం కొనసాగుతుంది. దేవుని సంఘమునకు దగ్గరగా ఉన్న సామగ్రితో కలిసేటట్లు, పలకలు **తుమ్మకట్టతో** చేసి బంగారు రేకుతో పొదిగించవలెను (26:29). Richard E. Averbeck ప్రకారము, "తుమ్మ" అనునది "చాలా తేలికైన మరియు మన్నికైన కలప."[3]

**వచనములు 16, 17. పలక[లు] పది మూరల** పొడవు ఉండవలెను, అది మందిరము యొక్క ఎత్తు. పలకల యొక్క ప్రక్కలు, **ఒకటిన్నర** మూరల వెడల్పు. వెండి "దిమ్మలలో" వాటిని నిటారుగా నిలువబెట్టుటకు వీలు కల్పించుటకు, దిగువ భాగమున **కుసులతో** ఈ పలకలు నిర్మించబడినాయి (26:19). ఒక "కుసి" అనునది జత చేయుటకు ఒక బెజ్జములో చొప్పించడం కొరకు ఉన్న చెక్క ముక్క యొక్క ఆకృతి మీద కనబడే ప్రదర్శన.[4] వాక్యములో వివరించబడిన "కుసులు" నేల మీద ఉంచబడిన "దిమ్మలలో" ఉంచుటకు తయారుచేయబడినవి. తలుపుల అతుకులు వలె కుసులు పేర్కొనబడినాయి అని Umberto Cassuto వివరించెను.[5]

**వచనములు 18-21.** ఇరుప్రక్కల **ఇరవై పలకలు** ఉండాలని ఆదేశాలు సూచించాయి. పక్కపక్కనే, ఈ పలకలు ముప్పై మూరల పొడవు, మందిరము యొక్క పొడవు కలిగిన గోడలను తయారుచేసినవి.

**వచనములు 22, 23. మందిరము యొక్క వెనుక భాగమున ఉన్న** (గోడలు) ఆదేశాలు అర్థమయ్యేంత సులభము కాదు, కానీ ప్రత్యేకముగా **మూలల కోసం** తయారుచేయబడిన **రెండు పలకలతో** కలిపి, ఎనిమిది పలకలు ఉన్నట్లు కనిపిస్తాయి, అవి వెనుక భాగమును కప్పినట్లుగానే మిగతా పలకలు మందిరము యొక్క ప్రక్కలను కప్పును.

**వచనములు 24, 25.** మందిరము యొక్క మూడు వైపుల **పలకలు** దృఢమయిన గోడను తయారు చేసెను అని లేఖనములు సూచిస్తున్నట్లు అనిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యానముతో ఉన్న సమస్య ఏమిటంటే పలకలు గట్టివైతే, అప్పుడు లోపల కప్పులు, పలకలు వెలుపల గుడ్డతో మూయబడియుంటే, పైకప్పు తప్ప, మనకు కనబడదు. విరుద్ధముగా, అవి పలకల లోపల కట్టుకొనగలిగితే, అప్పుడు అందమైన బంగారుతో కప్పబడిన పలకలు కనబడవు. బట్ట మరియు కెరూబుల యొక్క అందము మానవ కళ్లు లోపలి కప్పును చూడవలెను అని దేవుడు ఉద్దేశించెను అని సూచించినట్లుగా కనబడుతున్నవి. దీనికి పరిణామముగా, పలకలు అనునవి మందిరమునకు మరియు దాని కప్పులకు అల్లికను అందించిన తడికల వంటి అల్లికలని కొనరు పండితులు ఉపసంహరిస్తున్నారు కానీ దానిద్వారా యాజకులు లోపలి కప్పులను చూడగలరు. ఇంకొక సమస్యను పరిష్కరించుటకు ఈ వ్యాఖ్యానము సహాయపడుతుంది: పలకలు గట్టిగా ఉంది బంగారురేకుతో పొదిగింపబడితే, వాటి బరువు వాటి రవాణాను కష్టము చేసియుండవచ్చు. అల్లికలుగా ఉండే పలకలు అంత బరువుగా ఉండవు.

**వచనములు 26-30.** గుడారము యొక్క రెండు **వైపుల** పొడవు బాగాలలో **పలకలను** పట్టుకొనుటకు, ఇశ్రాయేలీయులు ప్రతీ వైపున **ఐదు అడ్డకట్లలు** ఉపయోగించాలని దేవుడు నిర్దేశించెను. **మధ్య అడ్డకట్ట** అన్ని వైపుల గుడారము అంత

పొడవు ఉండవలెను. బహుశా మిగిలిన నాలుగు అడ్డకట్లలు పదిహేను మూరల పొడవు, అందుచేత వాటిలో రెండు కలిసి గుడారము పొడవంత ఉండునట్లు. ఈ అడ్డకట్లలు **బంగారముతో** - పొదిగింపబడి మరియు **మందసము గుండా వెళ్తూ** పలకలకు జత చేయబడి ఉండవలెను . . . పలకలలో **ఉంగరములు** ఆ ఉద్దేశము కొరకే ఉంచబడినవి.

గుడారము మందస సముదాయము యొక్క ప్రధాన లక్షణముగా పనిచేస్తుంది. ఇది రెండు విభాగాలుగా విభజింపబడింది - పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధ స్థలము - మరియు మందసము ఉపకరణములు ఉంచు స్థలము. గుడారమునకు చెందిన కొన్ని బాగాల గురుతుల ప్రాముఖ్యత ఉందా లేదా అను దానిని గూర్చి బైబిలులో పేర్కొనబడిన మితమైనవి ప్రశ్నార్థకము, కానీ వ్యాఖ్యాతలు గుడారమును గూర్చి దాని ప్రణాళికలో ఇవ్వబడిన అనేక వివరాలకు ప్రాముఖ్యతనిచ్చారు. Peter Enns, ఉదాహరణకు, లోపలి తెరకు అల్లబడిన కెరూబులు, "మందసము పరలోక మందసమునకు భూమిమీద ఉన్న మందసము ప్రాతినిధ్యం వహిస్తున్నది అను ఎప్పుడూ ఉండే ఒక జ్ఞాపికగా ఉన్నది"[6] అని తెలిపాడు.

## తెర, లోపలి తెర (26:31-35)

**[31]మరియు నీవు నీల ధూమ్ర రక్తవర్ణముగల ఒక అడ్డ తెరను పేనిన సన్ననారతో చేయవలెను. అది చిత్ర కారుని పనియైన కేరుబులు గలదిగా చేయవలెను.**
**[32]తుమ్మకఱ్ఱతో చేయబడి బంగారురేకు పొదిగిన నాలుగు స్తంభములమీద దాని వేయవలెను; దాని వంకులు బంగారువి దాని దిమ్మలు వెండివి. [33]ఆ అడ్డతెరను ఆ**
**కొలుకుల క్రింద తగిలించి సాక్ష్యపు మందసము అడ్డతెరలోపలికి తేవలెను. ఆ అడ్డతెర పరిశుద్ధస్థలమును అతిపరిశుద్ధస్థలమును వేరుచేయును. [34]అతిపరిశుద్ధస్థలములో**
**సాక్ష్యపు మీద కరుణాపీఠము నుంచవలెను. [35]అడ్డతెర వెలుపల బల్లను ఆ బల్లయెదుట**
**దక్షిణపు వైపుననున్న మందిరము యొక్క యుత్తరదిక్కున దీపవృక్షమును ఉంచవలెను.**

**వచనము 31.** గుడారము పూర్తి కావడానికి అవసరమైన రెండు తెరల లేదా ముసుగులు యొక్క తయారీ చేయుటకు సూచనలతో ఈ అధ్యాయం ముగుస్తుంది. మొదటి తెర అతి పరిశుద్ధ స్థలము నుండి పరిశుద్ధ స్థలమును వేరుపరుస్తుంది. దీనిని **నీల ధూమ్ర రక్త వర్ణముగల పేనిన సన్న నారతో** చేయవలెను, మొదటి తెర తయారుచేయుటకు ఉపయోగించబడిన అదే సామాగ్రి. మొదటి తెర వలె, ఇది కుడా కెరూబుల యొక్క చిత్రములవలె అల్లబడెను.

**వచనము 32.** ఆ తెర **తుమ్మ కఱ్ఱతో చేయబడి బంగారురేకు పొదిగిన నాలుగు స్తంభములపై** వేలాడదీయబడుతుంది. ఈ స్తంభాలు ఇరువైపులా సమానముగా ఉంచినట్లయితే మరియు ఒక దాని తరువాత మరియొకటి, అక్కడ రెండు మూరలు, లేదా వాటి మధ్య ఒక గజము ఉండేది. ఈ స్తంభాలకు **వంకులు** కలిగి ఉండాలి మరియు **వెండి దిమ్మలు** అమర్చాలి.

**వచనములు 33-35. ముసుగు కొంకులకు క్రింద** తగిలించాలి - స్పష్టంగా ఉపయోగించిన "వంకులు" 32వ వచనములో సూచించబడినవి - **పరిశుద్ధస్థలమును మరియు అతి పరిశుద్ధస్థలమును వేరుచేయుటకు** ఉపయోగించబడెను. "అతి పరిశుద్ధస్థలము" అనునది హెబ్రీలో అతిశయోక్తిని వ్యక్తపరిచే సాధారణ విధానము (קֹדֶשׁ הַקֳּדָשִׁים, *qodesh haqq$^{a}$dashim*). కాబట్టి "పరిశుద్ధతకే పరిశుద్ధస్థలము" అనగా "అతి పరిశుద్ధస్థలము," "రాజుల రాజు" అనగా "గొప్ప రాజు" అన్నట్లుగా.

రెండు తెరలను తయారుచేయుటకు గల సూచనలు కుడా **మందసము**లోని ఉపకరణముల యొక్క స్థానమును గూర్చి తెలుపుతుంది. మోషే మరియు ఇశ్రాయేలీయులు **సాక్ష్యపు మందసమును** అతిపరిశుద్ధ స్థలములోనికి తీసుకొనిరావలసినడిగా, **సాక్ష్యపు మందసము మీద కరుణాపీఠమును ఉంచవలసినదిగా**, మరియు **బల్లను** మరియు **దీపస్తంభమును** పరిశుద్ధస్థలములో ఉంచవలసినదిగా సూచించబడ్డారు.

పరిశుద్ధస్థలమును మరియు అతిపరిశుద్ధస్థలమును వేరుచేయు తెర సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే ఎత్తబడుతుంది, ఇది ఆయన పరిశుద్ధత కారణాన దేవుడు సమీపించుటకు వీలుకానివాడు అని నొక్కి చెప్తుంది. అతి పరిశుద్ధస్థలము యొక్క చీకటి మరియు నిశ్శబ్దం, ముసుగు ద్వారా వివరించబడినట్లు, అవసరమైన మర్మాన్ని మరియు దేవుని యొక్క అదృశ్యతను గూర్చి తెలుపుతాయి. అదే సమయంలో, ఈ సుస్థిరత సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలతో అతి పరిశుద్ధస్థలములో ఉండాలని ఎంచుకున్నాడు అను శుభవార్తను ప్రకటిస్తుంది. అదృశ్యమైనప్పటికీ ఆయన అక్కడ ఉన్నాడు. James Burton Coffman ఇలా వ్రాసాడు,

> [పాతనిబంధన] యొక్క మర్మాలకు ఈ తెర [సూచనగా] ఉంది. తెర యొక్క ఉద్దేశము దాచడానికి, మరుగుపరచుటకు, ప్రవేశమును నిరాకరించుటకు, మరియు ఆ తెర ఉన్నంతవరకు, [పాతనిబంధన] యొక్క ఖశ్చితమైన బోధనలు చాలా చీకటిలో దాగి ఉన్నాయి. ఈ తెర క్రీస్తు యొక్క ద్వంద్వ సంకేతము; ఇది చెక్కుచెదరకుండా ఉన్నంతవరకూ *వాగ్దాన* క్రీస్తును సూచిస్తుంది; కానీ మన ప్రభువు సిలువ మరణమందు ఇది పై నుండి క్రిందకు చినిగినప్పుడు, *తరువాత* ఇది *బహిర్గతం* చేయబడిన క్రీస్తుని సూచిస్తుంది.[7]

Coffman తెర[8] యొక్క సింబాలిక్ ప్రాముఖ్యతను సవిస్తారంగా చర్చించాడు, ప్రత్యేకముగా వాస్తవాన్ని సూచిస్తూ, క్రీస్తు మరణించినప్పుడు, "దేవాలయపు తెర పైనుండి క్రిందకు రెండు బాగాలుగా చినిగెను" (మత్తయి 27:51).

## తెర, బయట తెర (26:36, 37)

**36మరియు నీల ధూమ్ర రక్తవర్ణములుగల పేనిన సన్న నారతో చిత్రకారునిపనియైన తెరను గుడారపు ద్వారమునకు చేయవలెను. 37ఆ తెరకు అయిదు స్తంభములను తుమ్మకఱ్ఱతో చేసి వాటికి బంగారు రేకు పోదిగింపవలెను. వాటి వంపులు బంగారువి**

**వాటికీ అయిదు ఇత్తడి దిమ్మలు పోత పోయవలెను.**

**వచనము 36.** రెండవ తెరను గూర్చి అధ్యాయము చివరి రెండు వచనాలలో వివరించబడింది. ఇది ఒక తెర, లేదా గుడారము యొక్క **ద్వారమునకు తెర** - ఒక విధముగా "ద్వారము." లోపలి తెరకు ఉపయోగించిన అదే సామాగ్రితో దీనిని తయారుచేయడం జరిగింది.

**వచనము 37. తుమ్మకఱ్ఱతో చేసిన ఐదు స్తంభములకు ఐదు ఇత్తడి వంపులను** దినిని తగిలించవలెను. స్తంభములు మరియు వంపులకు **బంగారమును** పొదిగించవలెను. స్తంభములు ఒకదానితో ఒకటి సమానంగా ఉంటే మరియు మందసము యొక్క ప్రక్కలనుండి, అవి ముప్పై అంగుళాలు దురాన్ని కలిగి ఉంటాయి.

బయట తెర గుడారమునకు ద్వారముగాను తెరగాను పనిచేసేది, ఇది అనధికార మనుష్యులను అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించకుండా మరియు ప్రత్యక్షగుడారములో జరుగు పరిశుద్ధ కార్యములను బయట వారు చూడకుండా ఉండుటకు రెండు విధాలుగాను ఉపయోగపడేది. ఈ తెర యొక్క ప్రత్యేకమైన ప్రాముఖ్యతను గూర్చి లేఖనము ఏమీ సూచించుటలేదు; కానీ దీనికి ప్రాముఖ్యత ఉండాలి, ఇది అతి పరిశుద్ధస్థలము నుండి పరిశుద్ధ స్థలమును వేరుపరిచే తెర తయారు చేయబడిన అదే సామాగ్రితో తయారు చేయబడింది. క్రైస్తవులకు, పరిశుద్ధస్థలము సంఘమునకు సూచనగా ఉంటే, ఈ తెర సంఘము యొక్క "ద్వారము"నకు సూచనగా ఉంది - విశ్వాసము, పశ్చాత్తాపము, మరియు బాప్తిస్మము. ప్రజలు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు, వారు, క్రీస్తు శరీరమైన సంఘములోనికి చేర్చబడతారు (అపొ. 2:47; 1 కొరింథీ. 12:13; గలతీ. 3:26, 27).

ఒకసారి సామాగ్రి సేకరించిన తరువాత, గుడారము యొక్క ప్రత్యేక భాగాలు నిర్మించాలి అని లేఖనము చెప్పుతున్నట్లు ఉంది. తరువాత, అన్నీ సిద్ధమైనప్పుడు, గుడారము కొంత సమయంలోనే కూర్చవచ్చు. ముందుగా నిర్మించిన వాటిని కలపడం అనునది ఒక అసంపూర్ణ ఆధునిక సారుప్యత. గుడారము సులభముగా మోసుకుపోదగినదిగా ఉద్దేశించబడినది, గనుక దీనిని క్రిందకు దించుటకు మరియు పైకి ఎత్తుటకు వీలుగా ఉండులాగున రూపకల్పన చేయబడింది. ఇలా జరిగింది అని నిర్గమకాండము సూచిస్తుంది (అధ్యా. 40).

## అన్వయము

### "ప్రత్యక్ష గుడారము యొక్క దేవుడు" (అధ్యా. 26)

బైబిల్ దేవునిని గూర్చిన పుస్తకము. వాస్తవంగా, అది మానవునిని గూర్చి మాట్లాడుతుంది - అతడు ఎక్కడనుండి వచ్చెనో, ఇక్కడ ఏమి చేస్తున్నాడో మరియు ఆయన ఎక్కడకు వెళ్తున్నాడో అని బైబిల్ చెప్తున్నప్పటికీ - ప్రథమంగా అది దేవునిని గూర్చి మాట్లాడుతుంది. అది ఆయనను మనకు ప్రత్యక్షపరుస్తుంది తద్వారా ఇప్పుడు మరియు ఎల్లప్పుడును మనము ఆయనను ఆరాధించగలము మరియు

సేవించగలము.

ప్రత్యక్షగుడారము నిర్మాణమును గూర్చి ఇవ్వబడిన హెచ్చరికలను మనం చదివినప్పుడు, అవి ప్రత్యక్ష గుడారమును గూర్చి చెప్పడం మాత్రమే కాదుగానీ అది దేవునిని గూర్చి కూడా మాట్లాడుతుంది. దేవుడు తనను గూర్చి ఏమి చెప్తున్నాడో అదిచూసి మనం ఆయనను గూర్చి తెలుసుకున్నట్లుగానే, దేవుడు ఏమి చేస్తున్నాడో మరియు మనవద్ద నుండి దేవుడు ఏమి ఆశపడుతున్నాడోనన్న విషయాల ద్వారా మనం ఆయనను గూర్చి తెలుసుకోవచ్చు.

"ప్రత్యక్ష గుడారము యొక్క దేవుడు" ఎలా ఉంటాడు? ప్రత్యక్ష గుడారము దేవుని లక్షణాలను కనుపరచినను ఇప్పుడు ఈ వివరణలో మనం వాటిని గూర్చి ప్రత్యేకంగా మాట్లాడము. ఉదాహరణకు, ప్రత్యక్ష గుడారము ద్వారా దేవుని పరిశుద్ధతను, ఆయన ప్రత్యక్షత మరియు ఆయన అదృశ్యతను గూర్చి బోధిస్తుంది. అయితే, నిర్గమకాండము 26లో నున్న ప్రత్యక్ష గుడారము వివరణ ద్వారా ఇవ్వబడిన దేవుని లక్షణాలలో కొన్నింటిని మనం చూద్దాం. దేవస్వభావములో పాలివారై (2 పేతురు 1:4) మరియు దేవుని పోలి నడుచుకొనువారమై (ఎఫెసీ. 5:1) ఉండాలి కాబట్టి మనం ఎలా ఉండాలో దేవుని లక్షణాలు మనకు తెలియజేస్తాయి.

*ఆయన క్రమము కలిగిన దేవుడు.* అధ్యయము 26 మనకు ప్రత్యక్ష గుడారమును కప్పుటకు తెరను ఎలా చేయాలో క్రమమైన హెచ్చరికలు ఇస్తుంది. అవి ఎంత బారు, ఎంత వెడల్పు ఉండాలో, అవి ఎలా అమర్చబడాలో, గుడారముపై ఎలా కప్పబడాలో దేవుడు మోషేకు తెలియపరచాడు. ప్రత్యక్ష గుడారము యొక్క మిగతా భాగాలు చేయుటకు కూడా అంతే ప్రాముఖ్యతతో హెచ్చరికలు ఇవ్వబడ్డాయి. ఇశ్రాయేలీయుల చేతిపని యొక్క ఫలితం ఆయన స్వభావమైన క్రమమును అవి ప్రతిబింబించాలని దేవుడు ఆశపడ్డాడు. మన దేవుడు సృష్టిని లోకమును క్రమంగా ఏర్పరచాడు కాబట్టి ప్రత్యక్ష గుడారమునకు ఇవ్వబడిన హెచ్చరికలలో క్రమము ప్రతిబింబించబడడమును చూచి నీవు ఆశ్చర్యపడకూడదు. ప్రజలు దేవుని పోలికలో చేయబడినట్లుగా, మనము ఆయన వలె ఉంటాము అనగా శూన్యములో నుండి క్రమమును తెచ్చుటకు తరచు పనిచేస్తుంటాము. దేవుని యొక్క ఈ లక్షణాల వీక్షణలో, మనము పనులను క్రమముగా (సమాధానము) చేయాలి (1 కొరింథీ. 14:33).

*అందమునకు కారకుడైన దేవుడు ఆయన.* ప్రత్యక్ష గుడారము అందముగా మరియు ప్రయోజనకరంగా ఉండాలి. గుడారమును కప్పుటకు చేయబడిన తెరలు రంగురంగుల పదార్థములతో చేయబడాలి, మరియు సన్నపు నారతో కెరూబులు గలవాటినిగా చేయాలి (26:1). ప్రథమ పనిని చేయుటకు రంగురంగుల పదార్థాలు గాని లేదా కెరూబులు గాని అవసరం లేదు; అవి అందం కొరకు మరియు ప్రయోజనం కొరకు చేయబడ్డాయి. నిర్మాణములో ఉపయోగించబడిన బంగారము, వెండి, ఇత్తడి అనుమానం లేకుండా అందం కొరకే ఉపయోగించబడ్డాయి. మరలా, దేవుడు అందమైన విశ్వమును చేసాడు గనుక ప్రత్యక్ష గుడారము యొక్క అందం మనోహరంగా ఉన్నందుకు ఆశ్చర్యపడనవసరం లేదు. మనోహరంగా ఉందన్న దేవుని మెప్పుకు మానవాళి ప్రతిబింబిస్తుంది; ప్రతిచోట ప్రజలు కళాత్మక ప్రయత్నంలో

నిమగ్నమైపోయారు. దేవుడు అందముపై ఇష్టత కలిగియున్నాడు గనుక క్రైస్తవులు అందమును మరియు కళను కించపరచకూడదు. అన్నిటికంటే, దేవునికివ్వబడిన ఆత్మ యొక్క అందమును మనం చూడాలి మరియు మెచ్చుకోవాలి (1 పేతురు 3:1-4).

*ఆయన ప్రయోజనముకు దేవుడు.* ప్రత్యక్ష గుడారము కేవలము చూచి ఆనందించుటకు చేయబడలేదు. దేవునిని ఆరాధించుటకు ఉపయోగకరంగా చేయబడింది. దేవుని యొక్క హెచ్చరికలలో కొన్నిటి యొక్క విలువ స్పష్టమైనది. ఉదాహరణకు, పొట్టేలు యొక్క చర్మము కప్పుట వలన నీరు గుడారము లోపల పడకుండా ఉంది. మరలా, నిర్గమకాండములో మరోచోట చెప్పబడిన విధంగా, ప్రత్యక్ష గుడారముకు అంటించబడిన స్తంభాలు గుడారమును ఒక స్థలం నుండి మరో స్థలముకు మోసుకెళ్లుటకు ఉపయోగపడేవి. సృష్టిలో కూడా, అందమైన వాటిని ఉపయోగకరంగా, ఉపయోగమైనవాటిని అందంగా చేసాడు దేవుడు. ఉదాహరణకు, మానవుని కన్ను అత్యంత ఆకర్షణీయమైనదిగా ఉంది, కానీ కన్ను ఉపయోగకరంగానూ మరియు అందంగాను ఉండుటకు చేయబడింది. ప్రయోజనకరముగా ఉండాలను దానిపై దేవుని ఇష్టత, క్రైస్తవులు “సజీవమైన రాళ్ల” వలె ఆయన గృహములో ఉంచబడ్డారని మనకు జ్ఞాపకం చేయాలి (1 పేతురు 2:5; ఎఫెసీ. 2:19-22 చూడండి). దేవునికి మరియు మానవునికి పరిచర్య చేస్తూ రాజ్యంలో మనము ప్రయోజకులంగా ఉండాలి (1 పేతురు 4:10, 11).

*ఆయన దయగల దేవుడు.* కరుణాపీఠమును గూర్చి చెప్పబడిన సందర్భంలో (26:34), మనము మరలా దేవుని యొక్క కనికరము గల స్వభావమును గూర్చి జ్ఞాపకం చేయబడ్డాము. దేవుడు ఎల్లప్పుడు తన ప్రజలను క్షమించి ఆశీర్వదించాలనుకొంటున్నాడు, మరియు అలా చేయుటకు ప్రత్యక్ష గుడారమును ఉపయోగించుకొన్నాడు. వాస్తవంగా, దేవుని యొక్క కనికరముగల స్వభావము ఆయన చేసిన సృష్టిలో కూడా కనబడుతుంది. మానవులు, మన పాపములతో కూడా, ఆశ్చర్యకరంగా దయగాలవారు మరియు కనికరము గలవారు. దేవుడు దయగలవాడు గనుక, క్రైస్తవులంగా మనము కూడా మనపై చూపిన దయకు కృతజ్ఞతగా ఇతరులకు దయ చూపించాలి (మత్తయి 18:21-35; ఎఫెసీ. 4:32; కొలస్సి. 3:13). క్రొత్త నిబంధనలో ప్రత్యక్ష గుడారముకు సమానమైన సంఘం దేవుని క్షమాపణను లోకము తెలుసుకోడానికి ఒక పాత్రగా ఉండాలి.

*ఆయన ప్రత్యక్షపరచు దేవుడు.* నిర్గమకాండము 26లో దేవుడు ఆయన నిబంధనను ఇశ్రాయేలీయులకు “సాక్ష్యపు మందసము” ద్వారా కనుపరచాడని చెప్పబడింది (26:33). దేవుడు ఆదేశాలు లేకుండా ఇశ్రాయేలును విడిచిపెట్టలేదు. దేవుడు కూడా, ఆయన సృష్టిలో ఆయన “నిత్యశక్తి మరియు దేవత్వము”ను గూర్చిన సాక్ష్యం లేకుండా ప్రజలను విడిచిపెట్టలేదు (రోమా. 1:20). మానవులు సమాచారము పొందుటకు మరియు ఇచ్చుటకు కూడా ఇష్టపడతారు. మన దేవుడు ప్రజలతో మాట్లాడు దేవుడు, ఆయన చిత్తమును మానవులకు కనుపరచుకొన్నవాడు అను సత్యము మనకు ప్రాముఖ్యమైనది. నిర్గమకాండములో మోషేతో మాట్లాడిన దేవుడు నేడు ఆయన కుమారుని ద్వారా మరియు క్రొత్త నిబంధన ద్వారా మనతో మాట్లాడుతున్నాడు (హెబ్రీ.

1:1, 2).

*ముగింపు.* దేవుడు మారలేదు. ఆయన ఇంకను క్రమమునకు, అందమునకు, ప్రయోజనమునకు దేవుడు. ఆయన ఇంకను దయగల దేవుడు మరియు ప్రత్యక్షపరచు దేవుడు. ఆయన దేవత్వములో ఆనందిద్దాం. ఆయన దయను రుచి చూద్దాం, మరియు ఆయన మార్గాలను అనుసరిద్దాం. మనం దేవుని అనుకరించాలి. కాబట్టి దేవుని వలె మనం క్రమము కలిగి ఉండకూడదా? అందములో మరియు ప్రయోజనములో ఇష్టత కలిగి ఉండలేమా? మనం ఇతరులతో దయగా ఉండలేమా? చివరకు, దేవుని నుండి మనం పొందుకున్న ప్రత్యక్షతను ఇతరులకు పంచు బాధ్యతను మనం గమనించుటలేదా?

## లోపలి తెర - అదృశ్య అందం (26:1-6)

ప్రత్యక్ష గుడారములోనున్న తెర అద్భుతముగా ఉండవచ్చు; అది మంచి పదార్థముతో చేయబడి కెరూబుతో అలంకరించబడింది. అయితే, ప్రత్యక్ష గుడారములో పరిచర్య చేయు యాజకులు తప్ప దానిని ఎవరు చూడలేరు. పలకలు గట్టిగా ఉండి తెర లోపల ఏర్పబడితే, అయినను వారు చూడలేరు! ఎవరైనా తెరను చూచినను చూడకపోయినను, దేవుడు మాత్రం చూస్తాడు. దాని అందమును మెచ్చుకుంటాడు మరియు ఆయన చెప్పినట్లు చేయబడిన విధానాన్ని మెచ్చుకుంటాడు. అదే విధంగా, ఎవరు చూడనట్లు దేవుడు మనల్ని చూస్తాడు. ఆయన అంతరంగ పురుషుడును చూస్తాడు (1 సమూ. 16:7). అందుచేత, మనము మన బాహ్య అందమును బట్టి అతిశయించక అంతరంగములో అందంగా ఉన్నామని నిశ్చయత కలిగి ఉండాలి (1 పేతురు 3:4).

## "చక్కగా గట్టిగా కలపబడాలి" (26:4-37)

ప్రత్యక్ష గుడారము యొక్క వివిధ భాగాలు ఎలా కూర్చబడాలో నిర్గమకాండము వివరిస్తుంది. తెరలను నూలుతో మరియు గుండీలతో కలపవలెను; పలకలు కుసు మరియు socketsతో కలిపి ఆ స్థలములో ఉంచాలి; తెర మరియు పరదా వంపులతో (hooks) మరియు దిమ్మతో వ్రేలాడదీయబడాలి. నేడు సంఘం దేవుని దేవాలయము, దేవుని నిర్మాణము. ఆ సంఘంలో ప్రతి యొక్కరు సజీవమైన రాళ్లు (1 పేతురు 2:5). వివిధ భాగాలను జతపరచుటకు, మరియు తమ పని జరిగించుటకు "అవన్నీ అతుకబడాలి" (ఎఫెసీ. 4:16). ప్రభువు సంఘంలో నున్న సభ్యులు అతుకబడాలి. కీలు లేకుండా అతుకబడే రాళ్లు బలమైన నిర్మాణముగా ఉండవు. సంఘంలో, అలంకారంగా మాట్లాడుతున్నాను, మనకు "నూలు" మరియు "గుండీలు" మరియు "కుసు" "దిమ్మలు" అవసరం. క్రమంగా ఉండుట ద్వారా మనం అతుకబడతాము. అన్నిటికంటే ముఖ్యంగా, మనకు ప్రేమ అవసరం "పరిపూర్ణతకు బంధమైన ప్రేమ" (కొలస్సి. 3:14) రాళ్లను అతికించు "కీలు."

## అతిపరిశుద్ధ స్థలం - దేవుని సింహాసన స్థలం (26:31-35)[9]

అతి పరిశుద్ధమైన స్థలం పరలోకం లాటిది (హెబ్రీ. 9:11, 12, 23, 24). (1) దేవుడు రెండింటిలో ఆసీనుడైయున్నాడు (కీర్తనలు 99:1; ప్రకటన 4:1, 2). (2) రెండింటిలో దేవుని మహిమ ప్రకాశించుచున్నది (లేవీయ. 16:2; ప్రకటన 21:23). (3) రెండింటిలో సృష్టి దేవునిని అరాధిస్తున్నాయి (నిర్గమ. 25:18; ప్రకటన 4:6-8). (4) రెండు కూడా బంగారువే (నిర్గమ. 25:11, 17, 26-29; ప్రకటన 21:18). (5) రెండు కూడా పరిపూర్ణ ఘనాకారములో ఉన్నవి; కొలతలు కూడా నిర్గమకాండము 26:16, 18, 20, 22 మరియు ప్రకటన 21:16లో కనిపిస్తుంది. (6) రెండింటిలో దేవుని ధర్మశాస్త్రం ఉంది (నిర్గమ. 40:20; కీర్తనలు 119:89; 89:14 చూడండి). (7) రెండింటిలో ప్రాయశ్చిత్త రక్తం చిందించబడుతుంది (లేవీయ. 16:15, 16; హెబ్రీ. 9:11, 12, 24, 25).

## తెర చినుగుట (26:31-35)

ప్రత్యక్ష గుడారములోనున్న తెర పరిశుద్ధ స్థలమును అతి పరిశుద్ధ స్థలమును వేరు చేస్తుంది. యేసు చనిపోయినప్పుడు ఆ తెర పైనుండి క్రింది వరకు చిరిగిపోయింది, దేవుడు దానిని చింపినట్లు సూచించబడుతుంది. క్రీస్తు ఆయన అనుచరుల నిమిత్తమై పరలోకానికి మార్గము సరాళము చేసెనని ఈ సంఘటన సూచిస్తుంది. చనిపోవుట ద్వారా - ఆయన శరీరమును అర్పించుట ద్వారా (ఆయన శరీరము) - యేసు మన కొరకు మార్గము ఏర్పాటు చేసెను (హెబ్రీ. 10:19, 20). మనం చేయాల్సింది ఏమిటంటే "నూతనమైన మరియు జీవము గలిగిన" మార్గములో ప్రవేశించడమే (హెబ్రీ. 10:19, 20). అయితే, మనం పరలోకమునకు వెళ్లేముందు ఒక విధంగా లేదా వేరొక విధంగా మన శరీరమును విడిచిపెట్టాలి (1 కొరింథీ. 15:50). అది మనం మరణించినప్పుడో లేదా క్రీస్తు రాకడ సమయంలోనే జరుగుతుంది.

---

సూచనలు

[1]John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 262; John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 371; see Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *The Brown-Driver-Briggs Hebrew and English Lexicon* (Boston: Houghton, Mifflin and Co., 1906; reprint, Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 1065. [2]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 194. [3]Richard E. Averbeck, "Tabernacle," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 814. [4]*American Heritage Dictionary*, 4th ed. (2001), s.v. "tenon." [5]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel

Abrahams (Jerusalem: Magnes Press, 1997), 355. [6]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 519. [7]James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 372. [8]Ibid., 372-75. [9]Adapted from Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 590.